తొలి ఆధునిక తెలుగు కథ శత వసంతాలు పూర్తిచేసుకున్న సందర్భంగా

# సంక్రాంతి పెద్ద కథల పోటీ!

# రు. 15,000/- బహుమతులు!

తెలుగు కథ శతవార్షికోత్సవాలు గత సంవత్సర కాలంలో ఎందరో ఎన్నో విధాలుగా తమకు తోచిన రీతిలో అంగరంగ వైభోగంగా నిర్వహించారు. పరిమితుల మేరకు 'రచన' కూడా ఆ దిశగా అడుగులు వేసింది. అంతటితో ఆగిపోకుండా భవిష్యత్తులో కూడా ఆ వరవడిని కొనసాగించాలనే తపనతో ఉంది.

## అందులో భాగమే ఈ ప్రత్యేక పెద్ద కథల పోటీ!

తెలుగు కథాసాహిత్యాన్ని సుసంపన్నం చేయబూనిన ప్రయత్నాలలో ఇది మరొక ముందడుగు కాగలదు. తగినంత సమయం ఇవ్వబడింది కాబట్టి కథకులందరూ ఇతోధికంగా - స్వేచ్ఛగా - కృషి సల్పి ఈ పోటీ ద్వారా మరిన్ని గొప్ప కథలను తెలుగు పాఠకులకు అందించాలన్నది మా అభిలాష!

*పెద్ద కథల పోటీకి సూచనలు :*

❖ *కథావస్తువుని బట్టి కథ నిడివి కాబట్టి పేజీల పరిమితి లేదు.* ***వ్రాతప్రతిలో కనీసం 30-40 పేజీలకు తక్కువ కాని కథలను మాత్రమే ఈ పోటీకి పంపాలి.*** *అలాగని నవలికలుగా రూపాంతరం చెందిన కథలను పంపరాదు. అలాగే మామూలు నిడివిగల కథలను కూడా పంపరాదు.*

❖ *కథకులు స్పష్టంగా తమ పూర్తిపేరు, చిరునామాతో బాటుగా ఫోన్ నంబరు, ఈమెయిల్ ఐడి కూడా ఇవ్వడం మంచిది.*

❖ ***ఎంపిక అయిన కథల సంఖ్యను బట్టి బహుమతుల మొత్తం నిర్ణయింపబడుతుంది.***

❖ *కథావస్తువు ఏదైనా కావచ్చు. సమకాలీన జీవితాన్ని, మానవత్వపు విలువల్ని ప్రస్ఫుటింపజేసేవిగా ఉండాలన్నది మా అభిమతం. అలాగని కథలు కేవలం సీరియస్‌గా రాయబడాలన్నది కొలమానం కారాదు. విలువల్ని విడనాడకుండా ఆహ్లాదకరంగానూ రాయవీలుంటుంది గదా!*

❖ *బహుమతి పొందిన కథలు కాక, మా పరిధుల మేరకు, ప్రచురణార్హం అనుకున్న కథలు 'రచన'లో సాధారణ ప్రచురణకు అంగీకరింపబడతాయి. వాటికి ఎలాంటి నగదు పారితోషికమూ ఉండదు.*

❖ *అను ; ఐలీప్ ; లేఖిని; యునికోడ్ ; విజన్ - చిత్ర, మేఘన ; బరహ; శ్రీలిపిలలో టైపు చేసిన వారు సాఫ్ట్ కాపీలు సిడిలలో పంపవచ్చు - కాని హార్డ్ కాపీలు కూడా తప్పనిసరిగా పంపాలి.*

❖ *తగినన్ని స్టాంపులు అంటించిన స్వంత చిరునామా గల కవర్లను జత చేసిన కథలు మాత్రమే, ప్రచురణకు అంగీకరింపబడని సందర్భంలో, త్రిప్పిపంపడం జరుగుతుంది.*

❖ *బహుమతుల నిర్ణయంలో సంపాదకునిదే తుది నిర్ణయం.*

❖ *పోటీ ఫలితాలు, బహుమతులు అందజేస్తున్నవారి వివరాలు సంక్రాంతి (జనవరి, 2011) సంచికలో.*

*కథలు పంపాల్సిన చిరునామా :*

**'రచన' ఇంటింటి పత్రిక, 1-9-286/2/P, విద్యానగర్ (రాంనగర్ గుండు దగ్గర), హైదరాబాద్ - 500 044**

## కథలు అందాల్సిన చివరి తేదీ : 10 అక్టోబర్, 2010

సంపుటి : 10
సంచిక : 6
సెప్టెంబరు : 2010

రచన ఇంటింటిపత్రిక

214

పేజీలు : 100
వెల :
₹ 25/-

ముఖచిత్రం : **త్రిపురనేని గోపీచంద్** ముఖచిత్రం : **చంద్ర**



చిరునామా : 1-9-286/2/P; **"యడ్లపాటివారి ఇల్లు"** ; విద్యానగర్ (రాంనగర్ గుండు దగ్గర); హైదరాబాద్ - 500 044.
ఫోన్ : (ఆ) : 040 - 2707 1500 :: (ఇ) : 040 - 2707 7599
*email : rachanapatrika@hotmail.com, rachanapatrika@gmail.com ; www.rachana.net*



**సంపాదకీయం..... 5**

## కథలు

కథాపీఠం కథ :: నండా మునిగవాడు - ప్రతాప రవిశంకర్ 17
పరుషములు సరళములు - కాలనాథభట్ట వీరభద్రశాస్త్రి 20
సుందరమ్మ కథ - రాణీ మోహన్‌రావ్ 89

## శీర్షికలు

ఉత్తరరచన 6
పజిలింగ్ పజిల్ – 213 నిర్వహణ : సుధామ 8
సాహితీ వైద్యం – వసుంధర 82
రచనాసమీక్ష – పి.వి.ఆర్. 95

## సీరియల్ రచనలు

ఉల్లాసంగా....ఉత్సాహంగా.... - వసుంధర 12
ఆకాశవాణిలో నా అనుభవాలు - డి. వెంకట్రామయ్య 92
అమెరి 'కాకమ్మ' కబుర్లు - వంగూరి చిట్టెన్ రాజు 96

## గోపీచంద్ శతజయంతి సందర్భంగా....

*శకుంతలాదేవి (22); విశ్వనాథ, జాషువా, నాయని సుబ్బారావు (23); అవుల సాంబశివరావు, నార్ల వెంకటేశ్వరరావు (24); తాపీ ధర్మారావు, బుచ్చిబాబు (25); పాలగుమ్మి పద్మరాజు (26); త్రిపురనేని వెంకటేశ్వరరావు (28); దాశరథి (30); రావూరి భరద్వాజ (31)* **మరియు** డి. వెంకట్రామయ్య (32,57); డా. వెలగా వెంకటప్పయ్య(38); విహారి (43); రజనీ సుబ్రహ్మణ్యం (69); డా. కాట్రగడ్డ గోపీచంద్ (72); సాయిచంద్ (80)

## గోపీచంద్ రచనలు

*కుందుర్తి 'తెలంగాణా'కు పీఠిక (గేయరచన)...... 11*
*ఇలా జరిగేను (కథ)........ 35*
*చిత్తజల్లు (పోస్టు చెయ్యని ఉత్తరాలు).......... 40*
*గోడమీది మూడోవాడు (కథ)........ 45*
*గల్పికలు........ 49*
*ధర్మవడ్డీ (కథ)........ 52*
*ప్రఖ్యాతుని భార్య (మాకూ ఉన్నాయి స్వగతాలు).... 64*
*జనానా (కథ)........ 73*


వచ్చే సంచికలో ప్రత్యేక రచన..... దివ్యజ్ఞాన తత్త్వవేత్త జిడ్డు కృష్ణమూర్తి గోపీచంద్


The Views, Opinions expressed and Statements made by the Writers, Authors and Readers need not necessarily be those of the Editor and Management of Rachana Entinti Patrika.
All disputes will come under the exclusive jurisdiction of respective Courts and Forums situated in Hyderabad City only.

**సలహాదార్లు**

కాళీపట్నం రామారావు
కవన శర్మ
అత్తలూరి నరసింహారావు
వసుంధర
కోడూరి శ్రీరామమూర్తి
కేతు విశ్వనాథరెడ్డి
డా. ఎన్. సురేంద్ర
వై. రాంబాబు & శాయి
డా. డి.వి.ఆర్. పూషా





**మార్కెటింగ్**

**పచిపాల మార్కెటింగ్**
3-6-136/6, స్ట్రీట్ నెం. 17
హిమయత్‌నగర్,
హైదరాబాద్-29
ఫోన్ : 040 - 40077558
మొబైల్ : 9848630702

*సంపాదకుడు*

**వై.వి.యస్.ఆర్.యస్.తల్పశాయి**

*అసోసియేట్ ఎడిటర్*

'హంసలేఖ'


***The Only Magazine Administered by Writers***

మరణం తర్వాత కూడా జీవించి ఉండేవాడు ఒక్క రచయిత మాత్రమే! అక్షరం భువిలో మనినంత కాలం అతడు చిరంజీవే!

కాలేజి చదువులో కొచ్చి మంచి సాహిత్యం పట్ల మక్కువ పెరుగుతున్న తరుణంలో గోపీచంద్ పరమపదించారు. ఆయనప్పుడు 'యువ' మాసపత్రికలో 'శాయన్న' లాంటి మారుపేర్లతోనూ, పేరు లేకుండా 'పనిలేని మంగలి' శీర్షికకు రాసేవారని వింటుండే వాళ్లం.

ఆయన పెద్ద కుమారుడు డా. రమేష్‌బాబుతో మిత్రుడు చంద్ర ద్వారా అయిన పరిచయం స్నేహంగా రూపం దాల్చడం; 'జ్యోత్స్న' మాసపత్రిక; నారాయణగూడా కేశవ్ మెమోరియల్ హైస్కూల్‌లో తను రాసిన 'మానవత్వం' నాటిక రిహార్సల్స్ చూడడం వంటివి కొన్ని మరిచి పోలేని జ్ఞాపకాలు – అది వేరే సంగతి!

గోపీచంద్‌గారి రచనలను బాగా ఆకళింపు చేసుకుని చదివింది ఆయన పోయిన తర్వాతనే! 'యమపాశం', 'పండిత పరమేశ్వరశాస్త్రి వీలునామా' నవలలు అంటే చాలా ఇష్టంగా ఉండేది – ఇప్పటికి కూడా!

ఆయన దార్శనికుడు. మచ్చుకి రెండు కథలు పరామర్శిద్దాం!

'ఇలా జరిగేను' కథ మనకు స్వతంత్రం రాకముందు రాసింది. అయితేనేం – ఆ కథలోని దుర్భర పరిస్థితులు ఈ నాటికీ మనకు తరచూ తారసపడుతూనే ఉన్నాయిగదా! అందులోని షావుకారు, దొరలు ఈనాడూ ఉన్నారు – పేర్లు మారేయి... అంతే! శ్రామిక వర్గంలో మాత్రం అప్పటికీ ఇప్పటికీ లేశమాత్రమైనా మార్పు లేదు. యశోధరుడి లాంటి వాళ్లు అప్పుడప్పుడూ తమవంతు కృషి చేస్తున్నా వ్యవస్థలో మార్పు మాత్రం కనుచూపుమేరలో కనపడదు.

'గోడమీది మూడోవాడు'(1945)లోని పోలీసువాడు బ్రిటిష్ సామ్రాజ్యానికి ప్రతీక. రెండు మతాల మధ్య వైషమ్యాలు రేపి పబ్బం గడుపుకుంటాడు. ఆ పోలీసువాడు దేశాన్ని ముక్కలు చేసి మన దేశ సంపదను కొల్లగొట్టుకుపోయాడు. అంతేనా – పోతూ పోతూ కొత్త మతాల్ని దేశంలో నాటి మరీ పోయాడు. స్వతంత్ర భారత దేశంలో ఆ 'ప్రతీక' పగిలిన అద్దంలోని ప్రతిబింబాల్లా కొన్ని వందలవేలుగా మనకీనాడు గోచరమౌతాయి. ఆనాడు కేవలం రెండు మతాల మధ్య మాత్రమే వైషమ్యాలు ప్రజ్వరింపజేయ బడ్డాయి. ఈనాడు మతాల మధ్యే కాదు – వాటి శాఖలు...ఉప శాఖలు వైషమ్యాల ఊబిలో కూరుకుపోయి సామాన్య ప్రజలు ఆలమటించేలా చేస్తున్నాడు – నాయకుల, ప్రవక్తల, కుబేరుల రూపాలు దాల్చిన ఆనాటి పోలీసువాడు. ఆ రూపాలు సామాన్యుల నుంచి పిండుకున్న కోటానుకోట్ల ధనరాశుల్ని మరో దేశం (వారూ భారతీయులేగా మరి!) తరలించేందుకు వీలులేని కారణంగా నల్ల ధనంగా ప్రోది చేసుకుంటున్నారు. సామాన్యుడు సామాన్యుడుగానే మిగిలిపోతున్నాడు. ఈ వైషమ్యాలు సాహితీ లోకంలోనూ వ్రేళ్లూని వెర్రితలలేయడం అత్యంత గర్హనీయం! ఖాసింఖాను, శీతారామయ్యలకు అయినట్లు మనకూ జ్ఞానోదయం అయే రోజు కోసం వేచి చూడాల్సిందే – తప్పదు!

గోపీచంద్‌గారి ప్రసిద్ధి పొందిన 'ధర్మవడ్డీ', 'జనానా' వంటి కథలతో పాటుగా ఈ రెండు కథలనూ ప్రజలే కాదు – విజ్ఞులైన సాహిత్యకారులు కూడా మార్గదర్శకంగా తీసుకోవాలన్నది మా అభిలాష!

❖ ❖ ❖

గోపీచంద్‌గారి శతజయంతి ప్రారంభ సందర్భంలో ఆయన సమగ్ర సాహిత్యాన్ని ప్రచురించిన 'అలకనంద ప్రచురణల'వారు ముగింపు సందర్భంగా 'గోపీచంద్ సినీ రచనలు' (రైతుబిడ్డ – గృహప్రవేశం – లక్ష్మమ్మ) (దాదాపు 400 పేజీలు – వెల: ₹250/- (ప్రాంతాల) ప్రచురించడం ఆనందదాయకం! ఈ పుస్తకంతో బాటుగా 'గోపీచంద్ రచనా సర్వస్వం' సెట్‌లు కూడా శతజయంతి ముగింపోత్సవాల సందర్భంగా 8-9-2010 నాడు రవీంద్రభారతి ప్రాంగణంలో లభ్యమౌతాయి.

❖ ❖ ❖

గోపీచంద్‌గారి దివ్యస్మృతికి ఈ విశేష సంచికను అంకితం చేస్తూ......

శాయి

**214**

ఈ పత్రిక మీది! మీ అభిరుచుల మేరకు పత్రికను రూపొందించడం మా వంతు!! అభిమానించి ఆదరించడం మీ వంతు!!!

# ఉత్తరం రచన



మాకు జూన్ 'రచన' ఆగస్ట్ 6న చేరింది. ముఖ్యంగా, చేరినందుకు సంతోషం – అంద జేసినందుకు తపాలావారికి ప్రత్యేక ధన్య వాదం – అది వేటూరిగారి ప్రత్యేక సంచిక గనుక!

2003లో చదివిన 'శ్రీకాకుళే మహాక్షేత్రే' మళ్ళీ తెలుగు భాషను సర్వాంగ సుందరంగా కళ్ళ ముందు నిలబెట్టింది.

ఒక కథలో ఎన్ని కవితలు!

*"... బుడగలు బుడగలై ఉడుకుతున్న కృష్ణవేణమ్మ నట్టు వాంగం చూసి అట్టే నిలిచిపోయాడు కాశి"*

*"ఏరు మొల దాటేసరికి వెతకబోయిన మోహినీ ఎదనెట్టే ఏటికెదురీద సాగింది"*

*"పైటందని నీటి పాటందని చిన్నది చిక్కులో పడింది"*

*"వరదొస్తే వరదంటి వయసు ఏ గట్టు చేరేను?"*

*"చూపు చుట్టరికం కలిపింది"*

*"మడుగులకు అడుగులొత్తుతూ"*

*"అడుగులకు మడుగులొత్తుతూ"*

*– అని వాడుకలో వున్న ప్రయోగంతో పదవిన్యాసం.*

*"ఆ మూగచూపు కాశీ అయిదు ప్రాణాలనూ ఆచమ్యా అంటూ పీల్చింది"*

*"బొమ్మలపెళ్ళిగా జరిగినా అమ్మను చేసి వెళ్ళాడు అంకినీడు"*

*"ఆ కాంతను అయస్కాంతను, ప్రియస్వాంతను ఆసాంతం స్వంతం చేసుకున్న వారై ..."*

.....ఎన్నైనా వ్రాయొచ్చు!

ప్రతి సంవత్సరం వెలువడే వార్షిక కథాసంకలనాల్లో ఉత్తమ కథలే వుంటాయి అన్న అభిప్రాయం కలవాళ్ళకి 2003 సంకల నాలల్లో ఈ కథ చోటుచేసుకోకపోవడం కనువిప్పు కలగజేస్తుం దని ఆశిద్దాం. లేకపోతే కర్మ సిద్ధాంతాన్ని నమ్ముకుని వదిలేద్దాం.

*– తాడికొండ కె. శివకుమారశర్మ (హెర్న్డన్ – అమెరికా)*

జూలై 2010 సంచికలో వొచ్చిన శివానిగారి 'జీవనహేల' కథ చాల చెత్తగ ఉంది. రోజంత ఎదో పనిలో ఉండె నేను ఎప్పుడైన డైవర్షన్ కోసం ఒక కథ చదువుతుంటాను. ఆ కథ చదవగనె ప్రేమ కులాన్ని, మతాన్ని, రాష్ట్రాన్ని, దేశాన్ని, ఖండాన్ని కూడ దాటి అఖండంగ వెలిగి పోతున్న ఈ రోజుల్లో ఇంకా శివానిగారి లాంటి సంకుచిత భావాలు ఉన్న వాళ్లు ఉన్నా రంటె నమ్మ శక్యంగ లేదు.

అసలు ఈ కథని మీరు ప్రచురణకి ఎలా తీసుకున్నారు? 25 రు. పెట్టి పత్రిక కొని చదివె పాఠకులని గురించి అసలు అలోచించారా? ఎంతో విశాల మయిన భావాలతో తీసిన 'సప్తపది' చిత్రకథని ఇంతగ వక్రీకరించడం ఏమి బాగలేదు.

ప్రపంచంలో ప్రతి ప్రాణీ తపించేది గుప్పెదు ప్రేమ కోసమే. అందులోను కళలో నిమగ్నమయిన కళాకారునికి ఆకలి దప్పికలు కూడ తెలియవు. అది కేవలం కళాకారులు మాత్రమె అర్ధం చేసుకోగలిగిన అనుభూతి. అటువంటిది కుండలో మాంసం కూర దాక అలోచించగలిగిన వారి సంస్కారానికి నా జోహర్లు. ఈ కథ ద్వారా రచయిత ఏమి మెసేజ్ ఇవ్వ దలచుకున్నారు? దయచేసి ఒక కథ తగ్గిన పర్వాలేదుగాని ఇటువంటి కథలు ప్రచురించద్దని మనవి.

ధన్యవాదాలతో...

*– పద్మిని భావరాజు (హైదరాబాద్)*

(chinmayii02@gmail.com)

*(ఇంగ్లీషు లిపిలో అందిన ఈమెయిల్ ఇది. ఇద్దరు ప్రముఖ రచయితలచే ప్రచురణ యోగ్యంగా సూచించబడగా ప్రచురితమైన కథ ఇది. కథను అవగాహన చేసుకోవడంలో లోపం మాదో మీదో అయి ఉండాలి. అందుకే లోకోభిన్నరుచిః అన్నారు. – సం.)*

శ్రీ వేటూరిగారి కథ 'పప్పణ్ణం ఎప్పుడూ?' గొప్పగా ఉంది. ఆనందం ఆందించింది నాకు. ఆ కథకు జోడుగా 'జీవనహేల' కథ బాగుంది. ఒక ప్రముఖ దర్శకుడు తీసిన చిత్రంలా రిచ్‌గా ఉంది. శైలి, కథాగమనం భేషుగ్గా ఉన్నాయి. మంచిముత్యాల్లాంటి కథలు మాసం మాసం మాకు అందిస్తున్న 'రచన'కు అభినం దనలు.

– మోహనారుద్ర (హైదరాబాద్)

## నెల నెలా రెండు కథలకు, చెరో అర్థ వెయ్యిన్నూట పదహారు రూపాయలు బహుమతి!

*శ్రీ జనార్దన మహర్షి తెలుగు చలనచిత్రరంగ రచయితగా అందరికీ సుపరిచితులు. 'వెన్నముద్దలు' రచయితగా సాహితీప్రియుల నాకట్టుకున్నారు. 'గుడి' (నవల), 'నాకు నేను రాసుకున్న ప్రేమలేఖ' (విలక్షణ రచన) – నేరుగా, పుస్తక రూపంలో ప్రచురించారు. ఆయన ప్రతీ నెలా 'రచన'లో ప్రచురింపబడే కథల (అనువాద కథ; కథాపీఠం కథలు మినహాయించి)లో రెండింటికి చెరో అర్థ వెయ్యిన్నూటపదహారు రూపాయల బహుమతి యివ్వ సంకల్పించారు. అగస్టు, 2010 'రచన'లో ప్రచురింపబడిన* **– 'వీర్రాజు' : శసిసారది; 'వంతెన' : కె.రజని –** *కథలను బహుమతికి అర్హమైనవిగా నిర్ణయించడం జరిగింది. బహుమతి పొందిన కథకులకి అభినందనలు!*

*బహుమతి ప్రదాత అందజేసిన చెక్కులను ఆయా కథకులకు పంపడం జరిగింది.* *– సంపాదకుడు*

# పుస్తక ప్రియులకు మహదవకాశం

| | కథా సంపుటాలు - సంకలనాలు | రచయిత | | అసలు ధర | తగ్గింపు ధర |
|---|---|---|---|---|---|
| 1. | **రసికరాజ తగువారము కామా?** | వసుంధర | . . . | రు. 72-00 | రు. 60-00 |
| 2. | **నేనూ-చీకటి** (నవల) | కాశీభట్ల వేణుగోపాల్ | . . . | రు. 40-00 | రు. 30-00 |
| 3. | **కాశీభట్ల వేణుగోపాల్ కథలు** | కాశీభట్ల వేణుగోపాల్ | . . . | రు. 50-00 | రు. 40-00 |
| 4. | **కథామహల్ - 2001** | 20 మంది రచయితలు | . . . | రు. 80-00 | రు. 70-00 |
| 5. | **బ్రెయిన్ డ్రెయిన్ (అను) అమెరికా మజిలీ కథలు** | కవన శర్మ | . . . | రు. 75-00 | రు. 60-00 |
| 6. | **కథామహల్ - 2002** | 38 మంది రచయితలు | . . . | రు. 116-00 | రు. 95-00 |
| 7. | **'రచన' కార్టూన్లు** | 79 మంది కార్టూనిస్టులు | . . . | రు. 40-00 | రు. 30-00 |
| 8. | **దిగంతం** *(నవల)* | కాశీభట్ల వేణుగోపాల్ | . . . | రు. 40-00 | రు. 30-00 |
| 9. | **మంచుపూవు** *(నవల)* | కాశీభట్ల వేణుగోపాల్ | . . . | రు. 40-00 | రు. 30-00 |
| 10. | **చిరునవ్వు వెల ఎంత?** *(హాస్య కథలు)* | వసుంధర | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 11. | **గణిత విశారద** *(చిన్నపిల్లల నవల)* | అవసరాల రామకృష్ణారావు | . . . | రు. 40-00 | రు. 30-00 |
| 12. | **హంసగీతం** *(చారిత్రాత్మక నవల)* | వివినమూర్తి | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 13. | **ఈతరం స్త్రీ** *(నవల)* | అర్నాద్ | . . . | రు. 80-00 | రు. 70-00 |
| 14. | **కథావాహిని - 2003** | 32 మంది రచయితలు | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 15. | **తపన** *(నవల) (రెండవ ముద్రణ)* | కాశీభట్ల వేణుగోపాల్ | . . . | రు. 60-00 | రు. 50-00 |
| 16. | **బంగారు రోజులు** *(నవల)* | కవనశర్మ | . . . | రు. 40-00 | రు. 30-00 |
| 17. | **ఇరాక్ డైరీ** | కవనశర్మ | . . . | రు. 40-00 | రు. 30-00 |
| 18. | **శ్రీరాముని దయచేతను..** *(నవల)* | వసుంధర | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 19. | **కథావాహిని - 2004** | 34 మంది రచయితలు | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 20. | **పసిడి మనసులు** | జి. జానకీశాస్త్రి | . . . | రు. 50-00 | రు. 40-00 |
| 21. | **వెన్నెల కురిసిన రాత్రి** | అక్కినపల్లి సుబ్బారావు | . . . | రు. 80-00 | రు. 70-00 |
| 22. | **కథ కంచికి....** | ఎం.ఎస్. ప్రకాశరావు | . . . | రు. 50-00 | రు. 40-00 |
| 23. | **కలకాలం నిలిచేది** | తటవర్తి రామచంద్రరావు | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 24. | **కథావాహిని - 2005** | 30 మంది రచయితలు | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 25. | **అర్థానుస్వారం** | ఎన్. తారక రామారావు | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 26. | **'రచన' అనువాద కథలు** | 30 మంది రచయితలు | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 27. | **'రచన' అనువాద నవలలు** | ముగ్గురు రచయితలు | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 28. | **సాలెగూడు** www.utopia.com *(నవల)* | డా॥ చిత్తర్వు మధు | . . . | రు. 50-00 | రు. 40-00 |
| 29. | **రమణీయం** | అనామకుడు | . . . | రు. 50-00 | రు. 40-00 |
| 30. | **కథావాహిని - 2006** | 27 మంది రచయితలు | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 31. | **కథాప్రహేళిక కథలు** | వివిన మూర్తి | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 32. | **ఔనా...!** | డా॥ చిత్తర్వు మధు | . . . | రు. 80-00 | రు. 70-00 |
| 33. | **చంద్ర కార్టూన్లు** | చంద్ర | . . . | రు. 120-00 | రు. 100-00 |
| 34. | **విలువల వెల ఎంత?** | ఎలక్ట్రాన్ | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 35. | **ఐసిసియు** (నవల) | డా॥ చిత్తర్వు మధు | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 36. | **శీలమా అది ఏమి?** | అనామకుడు | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 37. | **ఘోష** | కాశీభట్ల వేణుగోపాల్ | . . . | రు. 50-00 | రు. 40-00 |
| 38. | **శంఖారావం** | తురగా జయశ్యామల | . . . | రు. 80-00 | రు. 70-00 |
| 39. | **తెలుగు నాటక సాహిత్య-హాస్యరస పోషణ** | ఎన్. తారక రామారావు | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 40. | **బై...బై... పోలోనియా!** (నవల) | డా॥ చిత్తర్వు మధు | . . . | రు. 130-00 | రు. 110-00 |
| 41. | **కథావాహిని - 2007** | 26 మంది రచయితలు | . . . | రు. 130-00 | రు. 110-00 |
| 42. | **సైన్సు నడిచిన బాట** *(విజ్ఞాన వ్యాసావళి)* | కవన శర్మ | . . . | రు. 50-00 | రు. 40-00 |
| 43. | **కథావాహిని - 2008** | 24 మంది రచయితలు | . . . | రు. 130-00 | రు. 110-00 |
| 45. | **అందేవ్ కథలు** | అందే గోపాలకృష్ణమూర్తి | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 46. | **శ్రీసుభా కథలు** | శ్రీసుభా | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 47. | **కథావాహిని - 2009** | 36 మంది రచయితలు | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 48. | **మా కుటుంబం** *(హాస్యరచనా తోరణం)* | కవనశర్మ | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 49. | **కోతి రాతలు** *(ఇకిలింపుల హాస్య కదంబం)* | కవనశర్మ | . . . | రు. 50-00 | రు. 40-00 |
| 50. | **యవనిక** | వై.యస్.లత కథలు | . . . | రు. 150-00 | రు. 130-00 |

A
SERVICE ORIENTED INSTITUTION ADMINISTRATED BY Y.V.S.R.S. SAI

మీకు కావలసిన పుస్తకాలను ఉదహరిస్తూ, వాటి ఖరీదుకు సరిపడా సొమ్మును ఎమ్.ఓ/డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా పంపితే, ఖర్చులు భరించి పోస్టులో కోరిన పుస్తకాలు పంపబడగలవు. రిజిష్టర్డు పోస్టులో పొందగోరిన వారు ప్రతి ఒక్క ఆర్డరుకు రూ. 17/- అదనంగా పంపాలి. **V.P.P. పద్ధతి లేదు.** DD to be drawn in favour of "VAHINI BOOK TRUST" payable at "Hyderabad".

వాహిని బుక్ ట్రస్ట్
1.9.286/3 విద్యానగర్, హైదరాబాద్ 500044

# నిండా మునిగిన వాడు

కథాపీఠం

> కొన్ని సామెతలు వినడానికి అనడానికి చమత్కారం.
> స్వానుభవం కావడానికి భయంకరం.
> **– వసుంధర**

## ప్రతాప రవిశంకర్

అదృష్టం యేమిటంటే పిల్లలు పుట్టలేదు. ఎందువల్లనో తెలీదు. పిల్లల కోసం వాళ్లు రకరకాల ప్రయత్నాలు చేస్తున్నారని నాకు తెలుసు. భార్యాభర్తలు అన్యోన్యంగానే వుండేవారు. రెండేళ్ల క్రితం కోడలిగా ఆ ఇంట్లో అడుగు పెట్టిన ఆ అమ్మాయితో ఆ కుటుంబ సభ్యులు ఎవరికీ ఎటువంటి అంతరాలూ లేవు.

ఇవన్నీ నాకు తెలుసు కాబట్టి వాళ్లు చెబుతున్న కారణాన్ని నేను నమ్మగలిగాను. బహుశ అది ప్రమాదమే అయివుంటుంది. వాళ్ల అన్యోన్యత గురించి తెలియని వాళ్లు అంత సులభంగా వాళ్లు చెప్పే కారణాన్ని నమ్మకపోవచ్చు. ఎందుకంటే చాలామంది మనుషులు ఏదయినా ఒక విషయాన్ని అనుసరించి తద్వారా తాము తెలివిగా వ్యవహరించామని అనుకుంటారు కాబట్టి, పాజిటివ్‌గా ఆలోచించే శక్తి చాలా మందిలో ఎందువల్లనో లేకపోయింది. ఈ కారణంగానే వాళ్లు కూడా అతను చెబుతున్న విషయాన్ని నమ్మలేదు. అందువల్లనే తెల్లవారేసరికి వాళ్ల తాలూకు ఇద్దరూ పెద్దమనుషులు వచ్చి అతడి కూతురి పెళ్లి సంబంధాన్ని వదులుకుంటున్నట్టుగా చెప్పి అతడి ఆశలను పాతాళానికి నొక్కశారు. అతడు అది కేవలం ప్రమాదవశాత్తు జరిగిందనీ, అంతకు మించి యేమీ కాదనీ, కావాలంటే ఆ అమ్మాయి తల్లిదండ్రులను అడిగి తెలుసుకోమని వాళ్లని బ్రతిమిలాడాడు. నిశ్చయతాంబూలాలు కూడా తీసుకున్న తర్వాత ఇలా పెళ్లిని రద్దు చెయ్యటం అన్యాయమని అన్నాడు. అయినా వాళ్లు వినిపించుకోలేదు. మొండిగా మాట్లాడి వెళ్లిపోయారు. రామనాథాన్ని చూస్తే జాలి కలిగింది. అయినా అతడు అంతగా చలించినట్టు కనపబలేదు.

రామనాథం మా ఎదురింట్లో చిన్న పెంకుటింట్లో వుంటాడు. అతడు ఏదో ప్రభుత్వ కార్యాలయంలో ఏదో చిన్నపాటి ఉద్యోగం చేసి ఏడాది క్రితం రిటైరు అయినాడు. ఇద్దరు మగపిల్లలకు పెళ్ళిళ్లు చేశాడు. పెద్ద కొడుకు శివానందం కోడలు వైదేహి, కూతురు సుకన్య అతడి దగ్గరే వుంటారు. సుకన్యకు పది రోజుల క్రితం మా వూర్లోనే వుంటున్న ఒక ఉద్యోగితో పెళ్లి నిశ్చయమయింది. నిశ్చయ తాంబూలాలు తీసుకొన్నారు. ఆ రోజు నేను కూడా వాళ్లింటికి వెళ్లాను.

ఇంతలోనే క్రితం రాత్రి ఈ ఘోరం జరిగిపోయింది. వంట చేస్తున్నప్పుడు పెద్దకోడలు వైదేహి సిల్కు చీరకు గేస్‌స్టవ్ మంట అంటుకుని ఆ మంటల్లో ఆమె కాలిపోయింది. ఎవరూ ఆమెను కాపాడలేకపోయారు. ఆ సమయంలో రోగపీడితురాలయిన అత్తగారు తప్పించి ఆ ఇంట్లో ఎవరూ లేరు.

ఈ విషయం తెలిసి రామనాథం బంధువులు తెల్లవారుతూనే ఆ ఇంటి ముందు దిగారు. వైదేహి తల్లిదండ్రులు, ఆమె తరఫున కొంతమంది బంధువులూ వొచ్చారు. చివరకు పోలీసులు వచ్చారు. అది ప్రమాదం కాదని ఎవరూ చెప్పనందున, చివరకు ఆ అమ్మాయి తల్లిదండ్రులు కూడా అది ప్రమాదమని చెప్పని కారణంగా వాళ్లు కూడా వైదేహి ప్రమాదవశాత్తు చనిపోయిందని నిర్ధారించి వెళ్లిపోయారు.

ఇంకా కొంతమంది బంధువులు వస్తూనే వున్నారు. నేను కూడా నా పరిస్థితులను పక్కను నెట్టి యేళ్లనించీ నాతో స్నేహంగా వుంటున్న రామనాథాన్ని ఓదార్చి వచ్చాను. ఆశ్చర్యం యేమిటంటే జరిగిన తీవ్రమయిన సంఘటనలకు అతడు అంతగా చలించినట్టు కనపడలేదు. నిబ్బరంగా వున్నట్టు అగుపించాడు. చివరకు నా పరిస్థితుల గురించి జాలి పడ్డాడు. ధైర్యంగా వుండమని నాతో అన్నాడు.

'ఏమిటీ మనిషి?' అనిపించింది.

ప్రస్తుతం నేను కూడా కష్టాల్లోనే వున్నాను. వాటిని తట్టుకొని నిలబడడం ఎలాగో నాకు అర్థం కావటంలేదు.

రెండు రోజుల క్రితం నా భార్య సుమతికి గుండెపోటు వచ్చింది. ఆమెను వెంటనే హాస్పిటలుకు తీసుకువెళ్లాము. ఇందుకు నాకు రామనాథం బాగా సాయపడ్డాడు.

*(మిగతా భాగం పత్రికలో చదవండి)*

# శ్రీ త్రిపురనేని గోపీచంద్

## శతజయంతోత్సవాల ముగింపు సభ

(హైదరాబాద్ : రవీంద్రభారతి : బుధవారం : 08-09-2010 : సా. 6 గంటలకు)

సందర్భంగా

## సంస్మరణ



త్రిపురనేని గోపీచంద్

(08-09-1910 : 02-11-1962)




# గోపీచంద్ స్మారక సంచిక

(15-12-1963)

సంపాదకవర్గం

సర్వశ్రీ పి.వి.నరసింహారావు; దేవులపల్లి రామానుజరావు; ఆవుల సాంబశివరావు; పోతుకూచి సాంబశివరావు మరియు పోలవరపు శ్రీహరిరావు (కన్వీనర్)

ముఖచిత్రం : శ్రీ బాపు :: 252 పేజీలు

*(ఆ సంచికలో లబ్ధప్రతిష్ఠులైన అరవై మంది ప్రముఖుల వ్యాసాలున్నయ్! నిజానికి ఈ శతజయంతి ముగింపోత్సవాల సందర్భంగా దానిని పునర్ముద్రణ చేసి వుంటే బాగుండి ఉండి వుండేది. కానీ అది సాధ్యంకాని పనిగదా! ఆ కారణంగా అందుండి కొన్ని వ్యాసభాగాలను పునఃప్రచురిస్తున్నాం. – సంపాదకుడు)*

# మా ఆయన....

## శకుంతలాదేవి

నాకు తెలిసినదగ్గరనుంచి 'దేవుడున్నాడా లేడా?' అనే జిజ్ఞాసతోనే ఉండేవారు. ఈ సమస్యను గురించి చాలమందితో వాదోపవాదాలు జరుపుతూ ఉండేవారు. నిరంతరం పూజలు సలిపే మాతృదేవికి ఉద్భవించటంవల్ల పూర్తిగా తండ్రిగారిని అనుసరించలేక పోయారేమో!

పితృదేవుల జ్ఞానాన్ని, సిద్ధాంతాలను సంతరించుకొని జీవితం మొదట్లోనే హేతువాదిగా పైమెట్టుకు ఆరోహణ చేశారు. కాని అక్కడే తిష్ఠ వేయటానికి మనస్కరించక, ఇంకా పైకి ఆరోహణ చేయటానికి ఆరాటపడ్డారు.

ఉన్నవ దంపతుల దగ్గర ఎనిమిది సంవత్సరములు శిక్షణ పొందిన నేను మాస్టరుగారి ప్రార్థన చేస్తూ ఉంటే చూచి వారుకూడ చెయ్యాలని దృఢనిశ్చయులయ్యారు.

భిన్నదృక్పథాలు కలవారైనా ఒకే గమ్యాన్ని సాధించిన మా మామగారు శ్రీ రామస్వామి చౌదరిగారూ, పితృతుల్యులు శ్రీ ఉన్నవ లక్ష్మీనారాయణ పంతులుగారు ఆప్తమిత్రులు. పంతులుగారు తెనాలి వచ్చినప్పుడు సూత్రాశ్రమములో దిగుతూ ఉండేవారు. ఒకసారి వచ్చినప్పుడు వారు పంతులుగారిని, 'మాస్టరుగారి ప్రార్థన మంత్రం ఉపదేశం చెయ్య'మని కోరారు.

అడిగినదే తడవుగా ఎంతో ఆనందముతో పంతులుగారు వారికి మంత్రోపదేశం చేశారు. భారత భాగవత రామాయణములు కూడ చదవమని సలహా ఇచ్చారు.

ఆనాటి నుండి వారు పంతులుగారిని దీక్ష నిచ్చిన గురువుగా

భావించుకున్నారు. చివరి వరకు అవకాశాన్ని పురస్కరించుకొని తమ గురువుగారి ఔన్నత్యాన్ని శక్తివంచన లేకుండ చాటుతూ ఉండేవారు. 'చీకటి గదులు'లో కూడ శివకామయ్య పాత్రను పంతులుగారి నుద్దేశించి చాల విశాలంగా వ్రాసారు.

ఈ లోకానికి సంబంధించిన వ్యక్తిగా ఉండేవారు కాదు. రేపటి విషయమే ఆలోచించే వారు కాదు. ధనార్జన విషయం వారిని ఏమాత్రం బాధపెట్టేది కాదు. ఆ దృష్టి చాల సంకుచితంగా కనపడేది. ఆర్థిక బాధలు లేకపోవడంవల్ల ఎప్పుడూ ఏవో చదువుతూ, వ్రాస్తూ ఉండేవారు.

ఆత్మజ్ఞానం వృద్ధి అయిన కొలది అహాన్ని, ఆడంబరాన్ని పూర్తిగా విసర్జించారు. ఇంటా బయటా అందరికీ సహాయం చేయడం మొదలు పెట్టారు. అనారోగ్యంతో ఉంటున్న నన్ను విశ్రాంతిగా ఉంచటానికి పిల్లల బాధ్యతలు వీలైనంతవరకు తామే నిర్వహిస్తూ ఉండేవారు. తమ సహాయార్థం ఎవరు వచ్చినా, ఏ సలహా అడిగినా పితృవాత్సల్యంతో చాలా ఆదరణ చూపుతూ ఉండేవారు. ❖



శ్రీ త్రిపురనేని గోపీచంద్ :: శ్రీమతి శకుంతలాదేవి

# గోపీచంద్ గురించి ముగ్గురు మహా కవులు

**గొప్ప గోపీచంద్ – విశ్వనాథ సత్యనారాయణ**

ఒక మర్యాదను కలిగిన కులమున పుట్టుటయె గొప్ప గోపీచంద్
ఒక మంచి వంశమందున జనియించుట మరియు గొప్ప గోపీచంద్
ఒక గొప్ప తండ్రి కడుపున పుట్టుట యింకొక్క గొప్ప గోపీచంద్
ఒక గొప్ప చదువు చదువుట మరియు నదృష్టమ్ము నువ్వె గోపీచంద్

**శ్రద్ధాంజలి – జాషువ**

నిజముపల్కు, త్రిపురనేని తనూజుడై
కథక చక్రవర్తిగా రహించి
తెలుగు వాణి బిట్టు విలపింప కథయయ్యె
ధీ పయోంబురాశి, గోపిచందు.

**ఒక ప్రశంస – నాయని సుబ్బారావు**

నిరతాంతఃకరణుండనై చదివితిన్ నీ 'వీలునామా' పరం
పరగా మానసబుద్ధి చిత్తము లహం భావమ్ము సజ్జ్ఞాన క
ర్బురమాయావలి తాంధవాసనల నిర్మోకమ్ము చాలించి వి
స్త రదివ్యత్వ వికాసవీచికల సంతానమ్ముపై తేలగన్. ❖

# నిత్య సత్యాన్వేషి గోపీచంద్

ఓ. వెంకట్రామయ్య

ఈ సృష్టిలో వున్న సకల చరాచర జీవకోటిలోనూ మాట్లాడ గలిగిన, ఆలోచించగలిగిన జంతువు మనిషి మాత్రమే! మాట్లాడగల గటం, ఆలోచించగలగటం అనేవి మానవుడికి లభించిన మహత్తర శక్తులనీ, ఇవి గొప్ప వరాలనీ కొందరంటారు. మాట కంటే మౌనం గొప్పదనీ, ఆలోచనా రహితమైన మానసిక స్థితికి చేరుకోవడమే మానవుడికి పరమావధి అనీ, పరమపద ప్రాప్తిదాయకమనీ మరి కొందరంటారు. అసలు మనసు అనేదే మనిషికి పెద్ద గుదిబండ అనీ, మనసున్న మనిషి ఎన్నడూ సుఖపడలేడనీ ఇంకొందరు వాది స్తారు.

ఈ తర్క, వితర్కాల జోలికి వెళ్ళకుండా మామూలు మనిషిగా మనం కాస్త లోతుగా ఆలోచిస్తే – ఆలోచన అనేది అన్ని విధాలా అన్నివేళలా మనిషికి సుఖశాంతులు కలిగిస్తుందని గట్టిగా చెప్పలేం. ఆలోచనలు అధికమైనకొద్దీ ఆ మనిషి మనసులో అశాంతి, అలజడీ పెరగవచ్చు; సమస్యలూ, సందేహాలూ పెరగవచ్చు. అయితే అసలు చిక్కంతా ఏమిటంటే – ఆలోచన లేనిదే మనిషి పెరగడు. ఆలోచించ నిదే మనిషికి విజ్ఞానం లేదు. వికాసం లేదు. మానవ వికాసం అనేది భౌతికమా, మానసికమా అన్నది మరో ప్రశ్న. ఒక వ్యక్తి ఆలోచనలు ఆ వ్యక్తి భౌతికావసరాలకీ, అతని భార్యా బిడ్డల సుఖా లకీ, సంతోషాలకీ, ఆస్తులు కూడబెట్టడానికీ, ప్రమోషన్లూ పదవులూ సంపాదించడానికీ పరిమితమైనంత వరకూ అట్టే ప్రమాదం లేదు. ఈరకమైన ఆలోచనలు చేసేవాళ్ళంతా మామూలు మనుషులు. సాధారణ సగటుజీవులు. కొత్త చొక్కా కొనుక్కోగానే, కొత్త ఇల్లు కట్టుకోగానే, కట్టుకున్నదాని మెడకో హారమో, లేదా వుంచుకున్న దాని నడుముకో వడ్డాణమో సమకూర్చగానే సరిపెట్టుకుంటారు; తమ జీవితం సార్థకమైనట్టు సంతృప్తి చెందుతారు.

కాని, కొందరుంటారు – ప్రపంచంలో ఇటువంటి వాళ్ళ సంఖ్య పరిమితమేగాని, వీళ్ళ ఆలోచనలు, ఆశయాలు, జీవిత లక్ష్యాలూ అన్నీ అపరిమితంగానూ అసాధారణం గానూ వుంటాయి. ఇందాక మనమనుకున్న మామూలు మనుషుల్లా కేవలం భౌతికమైన సుఖాలూ, సౌకర్యాలూ వీళ్ళకి సంతృప్తి నివ్వలేవు. అలాంటి వాటి గురించి వీళ్ళు పట్టించుకోరు. కాని ప్రపంచంలో మిగతా విషయా లన్నీ వీళ్ళకే కావాలి. అసలీ ప్రపంచం ఇలా ఎందుకుంది? మనిషి మనుగడకి అర్థమేమిటి? మానవ జీవితానికి పరమార్థమేమిటి? మన కళ్ళకి కనిపించేదంతా నిజమా? మానవ దృష్టికి అగోచరమైన అన్యజగత్తు మరేదైనా వుందా? ఇహం ముఖ్యమా, పరం ముఖ్యమా? ఈ విశాల విశ్వమంతటినీ శాసించి, పాలించే పరాశక్తి, పరాత్పరుడూ ఎవరైనా వున్నారా? ఉంటే ఎక్కడున్నారు? – ఇటువంటి సమస్త సందేహాలూ, సదసత్సంశయాలూ అన్నీ వీళ్ళకే వస్తాయి.

ఈ సందేహాలతో, సమస్యలతో వాళ్ళు సతమతమౌతూ వుంటారు. తమ సందేహాలకి సంతృప్తికరమైన సమాధానం దొరికే వరకూ వీళ్ళు ఆలోచించడం మానరు. అన్వేషించ డమూ మానరు. ఆ అన్వేషణ పాత నమ్మకాలనీ పాత సిద్ధాంతాలనీ తోసిపుచ్చడానికి కావచ్చు; కొత్త నిజాలని ఆవిష్కరించడానికీ కావచ్చు. పాంచ భౌతిక మైన పదార్థాలను పరిశీలించడానికి కావచ్చు. పారలౌకికమైన యథా ర్థాలను ప్రతిపాదించడానికీ కావచ్చు.

పోనీ ఏదోఒక నూతన సత్యాన్ని ఆవిష్కరించగానే, ఒక వినూత్న ప్రతిపాదనను ప్రకటించగానే వీళ్ళ ఆలోచన ఆగుతుందా? అన్వేషణ ముగుస్తుందా? లేదు. దీనికి మించిన సత్యం మరొకటి వుండవచ్చు. మనం చూడలేని, మన కంటికి కానరాని వెలుగు మరెక్కడో కని పించవచ్చుననుకుంటూ తమ ప్రయాణం కొనసాగిస్తారు. ఇటువంటి నిర్విరామ, నిరంతర పథికులు, నిత్యసత్య శోధకులే శాస్త్రవేత్తలవు తారు. తత్వవేత్తలవుతారు, మహర్షు లౌతారు, మహాప్రవక్తలౌతారు; అరుదుగా కళాకారులూ అవుతారు.

అటువంటి అరుదైన కళాకారుడు గోపీచంద్! ఆయన కేవలం ఒక కథకుడు, నవలా కారుడు, వ్యాస రచయిత, సినిమా దర్శకుడు మాత్రమే కాదు. ఆయా కళాప్రక్రియల ప్రజ్ఞాపాటవాలకతీతమైన ఆలోచనాపరుడు; నిత్యసత్యాన్వేషి; నిరంతర తాత్విక చింతనా పరుడు – గోపీచంద్!

❖ ❖ ❖

"తనకీ ప్రపంచానికీ సామరస్యం కుదిరిందాకా కవి చేసే అంతర్, బహిర్ యుద్ధారావమే కవిత్వమంటాడు చెలం..." – డెబ్బ య్యేళ్ళ క్రితం చలం ఈ మాటలనకముందే తనకీ ప్రపంచానికీ సామరస్యం కుదరటం లేదన్న విషయాన్ని గ్రహించాడు గోపీచంద్. వ్యక్తిగానూ రచయితగానూ కూడా తాను నమ్మిన సత్యాలకీ, ఎప్పటి కప్పుడు ప్రపంచవ్యాప్తంగా సంభవిస్తున్న పరిణామాలకీ పొంతన లేకపోవడం, తన కళ్ళ ముందే పాత నమ్మకాల పునాదులు కదిలి పోవడం ఆయన్ని కలత పెట్టడం ప్రారంభించాయి.

*(మిగతా భాగం పత్రికలో చదవండి)*

# గల్పికలు

## ఏం కావాలి? ఎలా తెచ్చుకోవాలి?

"రచనకు ప్రయోజనం వుండాలి అంటారు?"

"లేకపోతే ఎందుకు రచనలు చెయ్యటం?"

"అయితే మీరు మీ కథల్లో యేదీ స్పష్టంగా తేల్చి చెప్పరేం?"

"చిన్న పిల్లల కథల్లోకి మల్లే ప్రతి కథలోనూ 'దురాశ దుఃఖానికే చేటు' అన్నట్లుగా నీతి తేవాలి అంటారు?"

"అక్కర్లేదు. ఒక నీతిని తేల్చి చెప్పిందానికంటే ఒక సంస్కారం, ఒక దృష్టి కలిగించటం ఉత్తమం. అప్పుడు చదువరి తనంత తానే చాలా తేల్చుకోగలుగుతాడు"

"సంస్కారం కలిగించి ఊరుకుంటే సరిపోయిందీ? ఏం చేస్తే ఆ సంస్కారం ఆచరణలోకి వస్తుందో, ఏ విధానం అవలంబించాలో అవన్నీ చెప్పొద్దూ!"

"ఆ పని వ్యాసం చేస్తుంది"

## అహం

ఒక కవి ఒక సభలో ఈ విధంగా ఉపన్యసిస్తున్నాడు.

"మీరు కనిపెట్టారో లేదోగాని నేను తిక్కన కంటె గొప్పవాణ్ణి. నా కవిత్వంలో తిక్కన కవిత్వంలో వున్న గుణాల కంటె గొప్ప గుణాలున్నవి. ఇంతవరకు భారతదేశంలో పుట్టిన వాళ్ళలో తిక్కన కంటె గొప్ప కవిని నేనే....."

ఒక సభికుడు చివాలునలేచి –

"తిక్కన కంటె మీరు గొప్ప కవులనుకోటానికి దృష్టాంతరం ఏమిటి?"

"దృష్టాంతరమా?....దృష్టాంతరమా...." అని నట్టుకొట్టటం మొదలు పెట్టాడు కవి.

ఇంకో సభికుడు లేచి ఈ విధంగా జవాబు చెప్పాడు.

"దృష్టాంతరాలకేం కావలసినవన్ని ఉన్నాయ్. తిక్కనా కవిత్వం రాశాడు, వీరూ కవిత్వం రాశారు. తిక్కనా పుట్టాడు, వీరూ పుట్టారు. వీటిని బట్టి తిక్కనకూ, వీరికీ చాలా పోలికలున్నవని విశదం అవుతూంది. ఇక తిక్కన కంటె ఈయన గొప్ప వాడెలాగంటారా? తిక్కన చచ్చాడు, ఈయన చావలేదు" అని కూర్చున్నాడు.

కవి తెల్లమొహం వేశాడు.

## మానవ జీవితం

ఒకరోజు పొద్దున్నే దేవుడు లేచి మొహం కడుక్కొని జవాన్ని పిలిచాడు. రెండు మూడుసార్లు పిలిచినా ఎవ్వరూ జవాబివ్వలేదు. అప్పుడు దేవునికి డబ్బు లేకపోవడంవల్ల ఎస్టాబ్లిష్‌మెంటు తగ్గించిన సంగతి జ్ఞాపకం వచ్చి, విచారంగా కూర్చున్నాడు. కొంత సేపయింతర్వాత ఒక జవాను ప్రవేశించాడు. అతన్ని చూసి దేవుడిలా ప్రశ్నించాడు....

"మర్త్యలోకం నుంచేనా?"

"చిత్తం!"

"ఏమిటి సంగతులు?"

"అంతా అనుకూలంగా వుందండీ! మానవుడు సగం జీవితం నేర్చుకోవటంతోను, మిగిలిన సగం తాను నేర్చుకుంది తప్పని తెలుసుకోవటంతోను గడుపుతున్నాడు...." అన్నాడు జవాను.

"మంచిది, కనక ఇప్పట్లో మనకేమీ పరవాలేదన్నమాట! ఇంకా కొన్నాళ్ళ వరకూ మన భుక్తికి లోటులేదన్నమాట...." అని కులికాడు దేవుడు.

## కులతత్వం – జాతీయవాదం

బానిసవర్గం తన ఆత్మగౌరవాన్ని నిలబెట్టుకోవటానికి చేసే ప్రయత్నం కులతత్వం.

అధికారంలో ఉన్న వర్గం మిగిలిన వర్గాల మీద తన పెత్తనం సుస్థిరం చేసుకోటానికి చేసే ప్రయత్నం జాతీయవాదం.

## సంఘం – వర్గం

కాంగ్రెసువారు ఐక్యతను గురించి మాట్లాడుతూ సంఘంలో భిన్నవర్గాలు లేనట్లు మాట్లాడినట్లే, తీవ్రవాదులు వర్గాల సంగతి మాట్లాడుతూ వీటన్నిటినీ కూడగట్టుకొని అభివృద్ధి చెందుతున్న సంఘం అనేది లేనట్లు మాట్లాడుతున్నారు.

ఈమధ్య ఒక రచయిత తన పుస్తకంలో – "ఇది మధ్యతరగతికి వ్రాసిన పుస్తకం" అని వ్రాశాడు.

ఒక తరగతికి వ్రాయటం ఏమిటీ? ఆ తరగతి తప్ప మరెవ్వరూ

*(మిగతా భాగం పత్రికలో చదవండి)*

గోపీచంద్



**వెం**కటరమణశాస్త్రి సద్బ్రాహ్మణ కుటుంబానికి చెందినవాడు. అయితే అతనికి చిన్నప్పుడు మృదంగం నేర్చుకోవాలనే కుతూహలం వుండేది. ఆ కుతూహలంతో, అన్న చెపుతున్నా వినక దక్షిణాది వెళ్ళి పది సంవత్సరాలు గురు శుశ్రూషచేసి నేర్చుకున్నాడు; మృదంగం బాగానే వాయిస్తాడు. కాని బుద్ధిలో వున్న పెంకెతనంవల్ల, పాడే సంగీత విద్వాంసునికి మధ్యమధ్య పెడతిరుగుతూ వుంటాడు. అందువల్ల, సకృత్తుగా తప్ప ఏ గొప్ప సంగీత విద్వాంసుడూ అతనిని తన పాటకచ్చేరికి పిలిపించేవాడు కాదు. పిలిపించిన వారికి సభ పూర్తి అయ్యేవరకూ, ప్రాణాలు కొట్టుకుంటూనే వుండేవి.

అయితే మనిషి చెడువాడా అంటే కాదు. ఇప్పటికీ స్నానంచేసి, మొహానికి గంధం రాసి, కుంకుమబొట్టు పెడితే బ్రహ్మవర్చస్సు ఉట్టిపడుతూ వుంటుంది. అతని అరవయ్యో పడిలో అతనికీ, నాకూ పరిచయం అయింది. అప్పటికి అతను ప్రభుత్వంవారు స్థాపించిన సంగీత విద్యాలయంలో 'మృదంగిస్టు'గా వుంటున్నాడు. నేను దానికి దగ్గర్లో వున్న హైస్కూల్లో మాష్టరుగా వుంటూ వుండేవాణ్ణి. నేను మొదటినుంచీ ఆ హైస్కూల్లో మాష్టరును కాదు. మరొక స్కూలు నుంచి అక్కడికి ట్రాన్స్‌ఫర్ అయ్యాను.

ఒకరోజు వెంకటరమణశాస్త్రి 'దిన పత్రిక వుంటే ఒకసారి ఇస్తారూ' అంటూ నా గదికి వచ్చాడు. ఇచ్చాను. కూర్చుని తీరికగా చదువుకొని వెళ్ళిపోయాడు. ఆరోజు మొదలుకొని రోజూ పత్రిక చదువు కోటానికి వస్తూండేవాడు. ఈ విధంగా పరిచయంఅయి, ఆ పరిచయం క్రమక్రమేణా స్నేహంగా వృద్ధిచెందింది.

వెంకటరమణశాస్త్రికి వేదాంతంలో కొద్దిగా పరిచయం వుంది. నాకప్పుడు సర్వీస్‌లో రావలసిన ప్రమోషన్ రాక కాస్త వేదాంత దృష్టి అలవడి వుంది. అందువల్ల పత్రికల్లో వున్న విషయాలతో పాటు వేదాంతాన్ని గురించి మేము యెక్కువగా మాట్లాడుకుంటూ వుండే వాళ్ళం. వేదాంత విషయం యేది చర్చకు వచ్చినా నశ్యం తానింత తీసుకొని, నాకొక పట్టు యిచ్చి, పీల్చి, నన్ను పీల్చమని సంభాషణకు వుపక్రమించేవాడు.

అతను వేదాంతంలో కృషి చెయ్యకపోయినా, వంశపారంపర్యంగా వచ్చిన జ్ఞానం వల్లా, అనుభవం వల్లా వేదాంతంలో వొక స్థాయికి వచ్చిన మనిషి. నాకు చదవటానికైతే చాలా పుస్తకాలు చదివానుగాని అనుభవం, అనుష్ఠానం తక్కువ. అందువల్ల మా సంభాషణ ఒకరి కొకరికి సహాయకారిగా వుండేది. పరిచయం అయిన కొద్ది రోజులకే మా స్నేహం దృఢపడటానికి యిది ముఖ్యకారణం.

ఒకరోజున అతను మామూలుగా నా గదికి వచ్చి ఆనాటి దిన పత్రిక అడిగాడు. నేనిచ్చాను.

అతను పత్రిక పేజీలు తిరగవేస్తూ ఒకచోట ఆగి, "పాపం" అని వొక పెద్ద నిట్టూర్పు విడిచాడు.

"ఏమిటి సంగతి?" అని నేను అడిగాను.

"మహమ్మదల్లీ సాహెబుగారు మరణించారు. చూడలేదా?" అన్నాడు శాస్త్రి.

ఆ వార్త నేను చూశాను. కాని అంత విలువ ఇవ్వలేదు. అతను ఆ వార్తకు యెందుకు అంత విలువ ఇస్తున్నాడో కూడా నాకు అర్థం కాలేదు.

మహమ్మదల్లీ సాహెబుగారు ఒక పెద్ద జాగీర్దారు కొడుకు. అప్పుడు మేము ఉంటున్న వూరు ఆ జాగీర్లోదే. ఇటీవల ఆ జాగీర్ని ప్రభుత్వం తన పరం చేసుకుంది. అయితే అతని మరణానికి వెంకటరమణ శాస్త్రి విచారపడటం దేనికి? ఈ మాటే అతన్ని అడిగాను.

"నేను ఆయన కొలువులో కొన్నాళ్ళు మృదంగం వాయించాను. చాలా మంచి మనిషి" అన్నాడు.

మహమ్మదల్లీ సాహెబు మంచిమనిషని అనగా వినటం నాకదే మొదటిసారి. ఆయనకూ, ఆయన తండ్రిగారికీ ప్రజల్లో ఏమాత్రం మంచి పేరు లేదు. వారు చేసిన దౌర్జన్యాలను గురించీ, వారి జనానాలను గురించీ, ప్రజలు చిత్రవిచిత్రమైన కథలు చెప్పుకోవటం నేను యెరుగుదును. అటువంటి మహమ్మదల్లీ

*(మిగతా భాగం పత్రికలో చదవండి)*



గోపీచంద్

## చందాదారులు కండి!
## కొంత సొమ్ము ఆదా చెయ్యండి!

**స్వదేశీ చందా వివరాలు :**

12 సంచికలకు :: ₹ 270 మాత్రమే!
(₹ 30 ఆదా!)
24 సంచికలకు :: ₹ 510 మాత్రమే!
(₹ 90 ఆదా!)
36 సంచికలకు :: ₹ 765 మాత్రమే!
(₹ 135 ఆదా!)
48 సంచికలకు :: ₹ 1020 మాత్రమే!
(₹ 180 ఆదా!)
60 సంచికలకు :: ₹ 1275 మాత్రమే!
(₹ 225 ఆదా!)
100 సంచికలకు :: ₹ 2100 మాత్రమే!
(₹ 400 ఆదా!)
జీవిత చందా : ₹ 6000 మాత్రమే!

**విదేశీ చందా వివరాలు :**

**సర్ఫేస్ మెయిల్ ద్వారా**
12 సంచికలకు - US $ 66 (US $ 18 ఆదా!)
60 సంచికలకు - US $ 330 (US $ 90 ఆదా!)
జీవిత చందా - US $ 400

**ఎయిర్ మెయిల్ ద్వారా**
12 సంచికలకు - US $ 105 (US $ 18 ఆదా!)
60 సంచికలకు - US $ 368 (US $ 90 ఆదా!)
జీవిత చందా - US $ 450

గమనిక : విదేశీ చందాదారులు తమ చందాను రూపాయలలో కూడా చెల్లించవచ్చును.

## చందా కూపను
(కొత్త / బహుమతి / పొడిగింపు చందా)

పేరు :..........................................................................
పత్రిక పంపవలసిన
పూర్తి చిరునామా :
..........................................................................
..........................................................................
..........................................................................
..........................................................................

ఫోన్ నెం. : పిన్ ☐☐☐☐☐☐

Sub. Code No. ☐☐☐☐

Amount ₹ ..........................................................................

D.D/Cheque/M.O. No : ........................ Date.................

To be drawn in favour of "**RACHANA**" payable at **HYDERABAD.** For outstation cheques please add ₹ **50/-** (for amounts upto ₹ 1000/-) and ₹ **.65/-** (for amounts above ₹ 1000/-) towards Bank collection charges.

Receipt No. :

Date : Siganture

214

1-9-286/2/P,
రాంనగర్ గుండు దగ్గర; విద్యానగర్,
హైదరాబాద్ - 500 044
ఫోన్ : 040 - 27071500

Your e-mail ID : ..........................................................................


వచ్చే సంచికలో ప్రారంభం.......

# మన ప్రాచీన సాహిత్యం - చరిత్ర

## వ్యాసకర్తలు :: కవనశర్మ : సత్యశారద

# గేయ రచన

## గోపీచంద్



ఇది తెలంగాణా కన్నీటిగాథ
ఒక మహాకవి యెగజిమ్మిన
అగ్ని కణాల రొద.
తల్లి రాల్చిన అశ్రుకణాలివి
వాటిసెగల పొగల వెనుక
ఆకృతిని నిర్మించి, మనసులను కరిగించి
ఆర్ద్రతను పెంచి, లోకపు చీకట్ల
దివ్వెలను వెలిగించి, హద్దులను మరపించి
విశ్వ దృష్టిని పెంచు ఈ కవి.

ఓ కవీ, నీకు శుభము
మాతృశ్రీ కన్నీటి చుక్కలకు
నవ్యరీతులు దిద్దిన నీకు శుభము
శ్రీశ్రీ భుజముల పైనుంచి
లోకమును పరికించు, నీకు శుభము
దీనుల ఆర్తారవములు వినదించు
లోకకళ్యాణమునకై పరితపించు
కవీ, ఓ కవీ, నీకు శుభము.

[శ్రీ కుందుర్తి "తెలంగాణా"కు పీఠికలో]

*(గోపీచంద్ స్మారక సంచిక నుంచి)*

వచ్చే సంచిక కథకులు .....

**ఇంద్రగంటి శ్రీకాంతశర్మ ; వసుంధర ; ఆకెళ్ల శివప్రసాద్ ; ఆర్. శ్రీనివాస్ ; వి.రామలక్ష్మి ; వాసుదేవ్ తదితరులు**

Owned, Edited, Printed and Published by Y.V.S.R.S. Sai :: Phones : 2707 1500 (0) 2707 7599 (R)
Corporate Office Address : "YADLAPATI's HOME"; 1-9-286/2/P, Vidyanagar, Hyderabad - 500 044.
Printed at Charita Impressions, 1-9-1126/B, Azamabad, Hyderabad - 500 020.

అలకనంద

గోపీచంద్ అంటే ప్రయోగం
గోపీచంద్ అంటే అన్వేషణ
గోపీచంద్ అంటే తాత్వికత.

భౌతిక వాదాన్ని, భావవాదాన్ని సమన్వయం చేసే రచన చిన్నకథ స్వరూపాన్ని బాగా ఆకళింపు చేసుకొని, దాని ఆనుపానులు తెలుసుకొని, దేశదేశాల కథల్ని, దేశీయ కథల్ని తరచి చూసి కథల్లల్లడం గోపీచంద్‌కే చెల్లింది. - నవ్య 28.10.09

గోపీచంద్ మేరుసదృశమైన సాహిత్య, వ్యక్తిత్వమూర్తి దర్శనం చేయించారు ఈ 10 సంపుటాల ప్రచురణ ద్వారా 'అలకనంద'వారు. వారికి అభినందనలు. మేధావులకు ఆలోచనా ప్రేరకంగా, పాఠక బుద్ధిజీవులకు పఠనీయంగా లభిస్తోంది ఈ సమగ్ర సాహిత్యం. గోపీచంద్ రచనా సర్వస్వం-చిన్న చిన్న సమీక్షల్లో ఒదిగే పుస్తక పంక్తి కాదు. సాధారణం అనిపిస్తూ అసాధారణంగా సాగే జ్ఞానగంగ అది! కొని, చదివి, దాచుకుని మననం చేసుకోవలసిన భావజాల సంకలనం.
- ఆంధ్రజ్యోతి 10.01.2010



గోపీచంద్
రచనా సర్వస్వం

ISB No. :
PB : 978-81-8294-056-7
రు. 1500/-

HB : 978-81-8294-057-4
రు. 2000/-

సంపుటం 1 కథలు

సంపుటం 2 కథలు

సంపుటం 3 నవలలు మొదటి భాగం
పరివర్తనం – అసమర్థుని జీవయాత్ర – ఆదర్శజీవులు
పిల్ల తెమ్మెర – మెరుపుల మరకలు

సంపుటం 4 నవలలు రెండవ భాగం
శిథిలాలయం – గతించనిగతం – ప్రేమోపహతులు
గడియపడని తలుపులు – యమపాశం

సంపుటం 5 పండిత పరమేశ్వరశాస్త్రి వీలునామా

సంపుటం 6 చీకటి గదులు

సంపుటం 7 నాటికలు-నాటకాలు

సంపుటం 8 సమాలోచన వ్యాసాలు

సంపుటం 9 ఉభయకుశలోపరి – పోస్టుచెయ్యని ఉత్తరాలు

సంపుటం 10 తత్వవేత్తలు



*Send your orders /enquiries to:*

ALAKANANDA
PRACHURANALU
*(publication wing of Ashok Book Centre)*

59-6-15,Kanchukota street, Opp. Maris Stella College,
VIJAYAWADA 520 008. Ph. : (0866) 2476966, 2472096
email : vjwabcbooks@sancharnet.in

VISAKHAPATNAM. . Ph. : (0891) 2565995, 2561055

AKSHARA - HYDERABAD. Ph. : (040) 23554096, 27804626